# మొంత్రోస్ లో యూఎస్ సెక్రెటరీ ఆఫ్ స్టేట్ ను కలిసిన విదేశీ మంత్రి

జనవరి 22, 2014

మొంత్రోస్ లో సిరియా పై జరుగుతున్న జినేవా-2 సమావేశము ప్రాంగణములో భారత విదేశీ మంత్రి శ్రీ సల్మాన్ ఖుర్షీద్ యూఎస్ సెక్రెటరీ ఆఫ్ స్టేట్ గౌ. జాన్ కేర్రి తో 22 జనవరి 2014 న ద్వైపాక్షిక సమావేశము జరిపారు.

ఇద్దరు మంత్రులు భారత్-యూఎస్ సంబంధాలలో ఈ మధ్య వచ్చిన పరిణామాలను సమీక్షించారు. రెండు దేశములకు ద్వైపాక్షిక బంధము చాలా ముఖ్యమని ఇద్దరు అంగీకరించారు. భారత్-యూఎస్ ఎనర్జి డైలాగ్ కొరకు యూఎస్ ఎనర్జి కార్యదర్శి మోనిజ్ పర్యటన మరియు యూఎస్ ఫుడ్ మరియు డ్రగ్ అడ్మినిస్ట్రేషన్ కమిషనర్ పర్యటన లతో సహా రెండు దేశములు పరస్పరము అంగీకరించిన రాబోయే పర్యటనలు కార్యరూపం దాల్చాలని ఇరు పక్షాలు ఆశాభావము వ్యక్తపరిచారు. భారత్ మరియు యూఎస్ ల మధ్య కొనసాగుతున్న రక్షణ సహకారము గురించి కూడా ప్రస్తావించారు.

న్యూ యార్క్ లో ఈ మధ్య భారతీయ దౌత్యాధికారి అరెస్టు సంఘటన నేపధ్యములో, రెండు దేశముల దౌత్యాధికారులకు వర్తించే ప్రత్యేక హక్కులు మరియు మినహాయింపుల పై వున్న అన్నీ అసాధారణ సమస్యలను తొందరలో పరిష్కరించటానికి సంస్థాగత ఏర్పాట్లను చేయాల్సిన అవసరాన్ని విదేశీ మంత్రి మరియు సెక్రెటరీ ఆఫ్ స్టేట్ గుర్తించారు. భారత్ లో వున్న యూఎస్ ఎంబస్సీ భారతీయ నాగారికులకు ట్రాఫిక్కింగ్ వీసాలు జారీ చేయడముపై భారత్ కు వున్న సమస్యను కూడా విదేశీ మంత్రి నొక్కి చెప్పారు.

పై విషయాల యొక్క పురోగతిని చూడటానికి కాంటాక్ట్ లో వుండాలని ఇద్దరు మంత్రులు అంగీకరించారు.

మొంత్రోస్

జనవరి 22, 2014